GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 235 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 20-02-2025 | పేజీలు : 3

## సిఈసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేష్ కుమార్



**టి మీడియా, ఫిబ్రవరి 19,ఢిల్లీ:** భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

### వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం

### ఏప్రిల్ 27న బీఆర్ఎస్

# బహిరంగ సభ



- ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యాచరణ
- మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. 7 నెలల విరామం తరువాత పార్టీ కార్యాలయానికి ఆయన వచ్చారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలోపాల్గొన్నారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాలు పూర్తై 25వ ఏట అడుగుపెడుతుంది. ఈ సమావేశంలో కేసీఆర్ మాట్లాడూతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని వెల్లడించారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసని, వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటివరకు సుదీర్ఘ ప్రస్థానంపై నేతలకు, కార్యకర్తలకు కేసీఆర్ వివరించారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని గుర్తు చేశారు.**

**టి మీడియా, ఫిబ్రవరి 19,హైదరాబాద్ బ్యూరో :**

**ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ**

ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ సమాజం సామాజిక చారిత్రక అవసరాల దృష్ట్యా తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వహించిన తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను చైతన్య పరుస్తూ, తెలంగాణ అస్తిత్వ పటిష్టతకు కృషి చేస్తూ, గతం గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను తిరిగి అవే కష్టాల పాలు కాకుండా, గత దోపిడీ వలస వాదుల బారిన పడకుండా, తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అందించే దిశగా సమస్త పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పటిష్ట నిర్మాణం చేసి అటు పార్టీ విజయాన్ని.. ఇటు తెలంగాణ ప్రజల శాశ్వత విజయం కోసం సమాంతరంగా పని చేయాలని సమావేశంలో పాల్గొన్న నాయకులకు అధినేత దిశానిర్దేశం చేశారు. పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది కాలం పాటు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్ట పరచాలన్నారు. అందుకోసం సీనియర్ పార్టీ నేతలతో కూడిన సబ్ కమిటీ లను ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాలన్నారు.తెలంగాణ అస్థిత్వ పార్టీ బీఆర్ఎస్ అని కేసీఆర్ అన్నారు. గత గాయాల నుంచి కోలుకున్న రాష్ట్రాన్ని మళ్లీ అదే స్థితికి కాంగ్రెస్ నేతలు తీసుకువెళుతున్నారని.. మరోసారి దోపిడీ, వలసవాదుల బారినపడకుండా తెలంగాణను కాపాడాలన్నారు. తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందన్న కేసీఆర్.. సీఎంపై ప్రజల్లో ఇంతలా వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందనుకోలేదన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుందని.. మనం ఏటా ఆదాయం పెంచుకుంటూ వెళ్లామన్నారు. అదే అధికారులు ఉన్నారు కానీ.. ఈ ప్రభుత్వానికి పని చేయించుకోవడం రావడం లేదన్నారు.నాయకులకు కేసీఆర్ దిశానిర్దేశం : ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులతో ఆయన చర్చించారు. ఆవిర్భావ వేడుకలు, ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. ప్రజల కోసం పోరాటం చేయాలి. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసు

## తెలంగాణకు రెయిన్ అలర్ట్

### - 'రాగల మూడు రోజుల్లో జల్లులు

**టి మీడియా, ఫిబ్రవరి 19,హైదరాబాద్ బ్యూరో:**



రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34 నుంచి 37 డిగ్రీల వరకు నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. సాధారణం కన్నా రెండు నుంచి 5 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని వివరించారు. ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా ఒకటి రెండు డిగ్రీలు మాత్రమే అధికంగా నమోదవుతున్నట్లుగా చెప్పారు. గాలిలో అనిశ్చితి కారణంగా రాగల రెండు మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో నమోదవ్వడంతో పాటు అక్కడక్కడ చిరు జల్లులు పడే అవకాశం ఉందని శ్రీనివాస్‌రావు తెలిపారు.

గత వేసవి కంటే ఈ ఏడు అధిక ఉష్ణోగ్రతలు : గత పది రోజులుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే అత్యల్ప, అత్యధిక ఉష్ణోగ్రతలు సాధారణం నుంచి రెండు నుంచి 5 డిగ్రీలు నమోదవుతున్నాయని శ్రీనివాస్? రావు తెలిపారు. గ్లోబల్? వార్మింగ్?తో పాటు ఇతర పరిస్థితుల వల్ల గత 20 ఏళ్ల నుంచి ఏటికేడు ఉష్ణోగ్రతలో స్వల్పంగా పెరుగుదల కనిపిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సరాసరి ఉష్ణోగ్రత 37 డిగ్రీలుగా ఉందని తెలిపారు. గాలి దిశల్లో మార్పులు రావడం వల్ల తేమ కూడా ప్రవేశించి ఉక్కపోతకు కారణమవుతుందని వివరించారు. గత వేసవి కంటే ఈ ఏడు కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని ఆయన తెలిపారు. గత రెండు రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతల ప్రభావం తగ్గిందని వాతావరణ అధికారి వివరించారు. ఉదయం నుంచి నాలుగు గంటల సమయంలో 15 డిగ్రీల నుంచి 16 డిగ్రీల ఉష్ణోగ్రత పెరగడం వల్ల కొంచెం ఉక్కపోత ఉన్నట్లుగా అనిపిస్తుంది.



## సిద్ధరామయ్యకు భారీ ఊరట

### - ముడా కుంభకోణంలో క్లీన్ చిట్ -

**టి మీడియా, ఫిబ్రవరి 19,బెంగుళూరు:** కర్ణాటకలో రాజకీయ దుమారం రేపిన ముడా కేసులో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య దంపతులకు లోకయుక్తా పోలీసులు క్లీన్‌చిట్ ఇచ్చారు. సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతికి వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. ఈ మేరకు తుది నివేదికను హైకోర్టుకు సమర్పించినట్లు దర్యాప్తు అధికారి తెలిపారు. ఏ1నుంచి ఏ4వరకు ముడా భూముల కేటాయింపు సంబంధించిన ఆరోపణల కేసులో వారికి వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవని ఫిర్యాదుదారు స్నేహమయి కృష్ణకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ముడా కేసులో సీఎం సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతి, ఆయన బావమరిది మల్లికార్జున స్వామితోపాటు భూ యజమాని దేవరాజు ఆరోపణలు ఎదుర్కొంటు న్నారు

## ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా..

### -ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం



**టీ మీడియా, ఫిబ్రవరి 19, ఢిల్లీ:** ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. 48 మంది ఎమ్మెల్యేలు ఆమెను ఏకగ్రీవంగా బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారు. దీంతో ఢిల్లీకి మరోసారి మహిళా సీఎం పగ్గాలు చేపట్టబోతున్నారు. రేఖా గుప్తాకు ఢిల్లీ మేయర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఢిల్లీ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా ఆమె రెండుసార్లు ఎన్నికయ్యారు. ఢిల్లీ పీతంపురా నుంచి కౌన్సిలర్‌గా, తర్వాత మేయర్‌గా పనిచేశారు. భారతీయ జనతా పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో, ముఖ్యమంత్రి పదవికి రేఖ గుప్తా, డిప్యూటీ ముఖ్యమంత్రి పదవికి ప్రవేశ్ వర్మ పేరును ఖరారు చేశారు. అలాగే, విజేంద్ర గుప్తాను అసెంబ్లీ స్పీకర్‌గా నియమిస్తారు.రేఖా గుప్తాకు గతంలో ఎమ్మెల్యే, ఎంపీగా పనిచేసిన అనుభవం లేదు. కానీ రాజకీయంగా ఆమెకు సుదీర్ఘ అనుభవం ఉంది. విద్యార్థి నాయకురాలిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆమె.. పితంపుర, షాలీమార్ బాగ్ ప్రాంత ప్రజలకు సుపరచితురాలు. స్థానికంగా పార్కుల అభివృద్ధికి ఆమె ఎంతగానో కృషిచేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండేవారు. రేఖాగుప్తా కుటుంబానికి సంఘ్ నేపథ్యం ఉండటం ఆమెకు కలిసొచ్చింది. విద్యార్థి దశలో ఏబీవీపీలో చురుకైన పాత్ర పోషించిన ఆమె ఆ తర్వాత బీజేపీలో చేరారు.పితంపుర కౌన్సిలర్‌గా, షాలీమార్ బాగ్–బి నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. స్థానిక ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకురాలు. ఢిల్లీ ప్రాంతంలో పార్టీ వాయిస్‌ను గట్టిగా వినిపించే నేతల్లో ఆమె ఒకరు. షాలీమార్ బాగ్ శాసనసభ నియోజకవర్గం నుంచి 2015, 2020 ఎన్నికల్లో బీజేపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి సమీప ప్రత్యర్థి ఆప్‌కు చెందిన బందనాకుమారి చేతిలో ఓటమి చెందారు. 2025లో అదే నియోజకవర్గం నుంచి బందనాకుమారిని 29వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు. రేఖాగుప్తా బీజేపీలో ఎన్నో బాధ్యతలు నిర్వర్తించారు. బీజేపీ ఢిల్లీ శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. పదవులతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ.. వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయడమే ఆమెను సీఎంగా బీజేపీ ఎంపిక చేయడానికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు.

**రేఖా గుప్తా వివరాలు**

రేఖ గుప్తా ఢిల్లీలోని షాలీమార్ బాగ్ అసెంబ్లీ స్థానం నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా ఉన్నారు.50 ఏళ్ల రేఖ 1974లో హర్యానాలోని జింద్ జిల్లాలోని నందగఢ్

మిగతా 3లో..

## ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు

### -మిర్చి యార్డు రైతులను జగన్

**టి మీడియా, ఫిబ్రవరి 19,గుంటూరు :**



'కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు ' అని వైసిపి అధినేత జగన్ విమర్శించారు. బుధవారం గుంటూరులోని మిర్చి యార్డు రైతులను జగన్ కలిశారు. వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగన్ మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని చెప్పారు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయిందని, దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. తమ హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించామని జగన్ అన్నారు. రూ.21 వేల నుంచి రూ. 27 వేల వరకు వచ్చేదని చెప్పారు. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. వైసిపి హయాంలో రైతే రాజు కానీ, కూటమి ప్రభుత్వం రైతును దగా చేసిందని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వలేదనీ, రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొందని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదని జగన్ ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదని, ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయిందన్నారు. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోందని, ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలని జగన్ అన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైసిపి ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ తెలిపారు.

## 'మిర్చి రైతులను ఆదుకోండి

### -కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు లేఖ -



**టీ మీడియా, ఫిబ్రవరి 19, అమరావతి:** మిర్చి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరుతూ కేంద్ర వ్యవసాయంశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు సీఎం చంద్రబాబు లేఖ రాశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని లేఖలో పేర్కొన్నారు. సాగు వ్యయానికి విక్రయ ధర మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలన్నారు.50 శాతం నిష్పత్తిలో కాకుండా వంద శాతం నష్టాన్ని కేంద్రమే భరించాలని అభ్యర్థించారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాల్సిందిగా లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గడచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి, ధరలపై సీఎం చంద్రబాబు వివరాలు సమర్పించారు.

## ఏపీ, తెలంగాణకు వరద సాయం

### -ఏపీకి రూ.608.08 కోట్లు, -తెలంగాణకు రూ.231. 75 కోట్లు విడుదల



టీ మీడియా, ఫిబ్రవరి 19,న్యూ ఢిల్లీ : దేశంలోని 5 రాష్ట్రాలకు విపత్తు, వరద సాయం కింద నిధులను విడుదల చేసింది కేంద్ర ప్రభుత్వం. ఏపీ, తెలంగాణ, నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల ఫండ్స్ రిలీజ్ చేసింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో బుధవారం జరిగిన ఉన్నత స్థాయి కమిటీ మీటింగ్?లో ఈ నిధుల విడుదలకు ఆమోదం లభించింది. 2024లో వరదలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుఫాను కారణంగా ప్రభావితమైన రాష్ట్రాలకు డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వం అదనంగా రాష్ట్రాలకు ఈ నిధులను అందజేస్తోంది.ఐదు రాష్ట్రాలకు విడుదల చేసిన రూ.1554.99 కోట్లలో ఏపీకి రూ.608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు, త్రిపురకు రూ.288.93 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, నాగాలాండ్?కు రూ. 170.99 కోట్లు కేటాయించింది. కాగా, 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలను వర్షాలు, వరదలు వణించిన విషయం తెలిసిందే. వరద నీరు ఉప్పొంగి ఏపీలో బుడమేరు వాగు, తెలంగాణలో మున్నేరు వాగు ఉగ్రరూపం దాల్చడంతో పదుల సంఖ్యలో మరణాలు సంభవించగా.. వందల సంఖ్యలో జనం నిరాశ్రయులయ్యారు.వరదల్లో సర్వస్వం కోల్పోయి నిస్సాహాయ స్థితిలో రోడ్డున పడ్డారు. దీంతో వరద బాధితులను ప్రభుత్వాలు ఆదుకున్నాయి. వరదల ధాటికి రోడ్లుకు కొట్టుకుపోవడం, కాలువలు తెగిపోవడంతో ప్రభుత్వానికి భారీగా నష్టం వాటిల్లింది. దీంతో వరదలతో అతలాకుతలమైన రాష్ట్రాన్ని ఆదుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రానికి విజ్ఞప్తి చేశాయి. వరదల వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్రానికి నివేదిక పంపగా.. తాజాగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

# కేటాయింపు లో మార్పు ఉండదు

**- గత నెల నిర్ణయానికి ఉభయ రాష్ట్రాల అంగీకారం**

**- సమావేశం మినిట్స్ పంపిన కృష్ణా బోర్డు**




**టీ మీడియా, ఫిబ్రవరి 19, న్యూ ఢిల్లీ** ఉభయ రాష్ట్రాల్లో అను మతులున్న ప్రాజెక్టుల అవసరాలను పరిగ ణనలోకి తీసుకుని 2015లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్ప త్తిలో జరిపిన కృష్ణా జలాల తాత్కాలిక పంపకాలు కొన సాగుతాయని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) స్పష్టం చేసింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) లేదా అపెక్స్ కౌన్సిల్ ఎలాంటి అనుమతులివ్వనందున ఈ తాత్కాలిక సర్దుబాటులో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాలు గతంలో అంగీకరించిన 66:34 నిష్పత్తిలోనే ప్రస్తుత సంవత్సరంలో సైతం కృష్ణా జలాల కేటాయింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అయితే 66:34 నిష్ప త్తికి విరుద్ధంగా రాష్ట్రాలకు ఏమైనా అవసరా లు ఏర్పడి నిర్దిష్ట కేటాయింపులు కోరితే ఆ మేరకు నీటి విడుదలకు ఉత్తర్వులు జారీ చేయాలని త్రిసభ్య కమిటీకి సూచించింది. గత నెల 21న జరిగిన కృష్ణా బోర్డు సమా వేశంలో తీసుకున్న ఈ నిర్ణయానికి రెండు రాష్ట్రాలు సమ్మతి తెలిపాయి. తాజాగా రెండు రాష్ట్రాలకు పంపిన సమావేశం మిని ట్స్‌లో వీటిని బోర్డు పొందుపరిచింది.

**మూడో దశ టెలిమెట్రీల ఏర్పాటుకు ఏపీ నో**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నీటి వినియోగాన్ని కచ్చితంగా లెక్కించేందుకు మొత్తం 27 టెలిమెట్రీ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా, తొలి విడత కింద 18 స్టేషన్లను ఏర్పాటు చేశారు. రెండో దశ కింద 9 కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. మూడో దశ కింద మరో 11 టెలిమెట్రీ కేంద్రాలను తెలంగాణ ప్రతిపాదించింది. తెలు గుగంగ, గాలేరీ-నగరి, బనకచర్ల హెడ్‌రెగ్యు లేటరీ, క్రాస్ డిస్ట్రిబ్యూటరీ, పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి నుంచి నీళ్లను తరలించుకుంటున్నందున అక్కడ ఏర్పాటు చేయాలని కోరగా ఏపీ అంగీకరించలేదు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద సీఆర్‌పీఎఫ్ బలగాల మోహరింపును ఉపసంహరించాలని రెండు రాష్ట్రాలు కోరగా, శాంతియుత పరిస్థితులు నెలకొనే వరకు కొనసాగించాలని బోర్డు నిర్ణయించింది.

# ఒర్లకండిరా బాబుదండం పెడతా

**-కేసీఆర్ అసహనం**

**టి మీడియా, ఫిబ్రవరి 19, హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ శ్రేణులపై అసహనం ప్రదర్శించారు. ఏడునెలల సుదీర్ఘ విరామం తర్వాత కేసీఆర్ పార్టీ కార్యాలయానికి చేరుకున్న విషయం తెలిసిందే. పార్టీ స్థాపించి 25 ఏండ్లు అవుతున్న సందర్భంగా.. నిర్వహించాల్సిన కార్యక్రమాలపై నేడు నేతలతో తెలంగాణ భవన్ లో ఆయన చర్చించనున్నారు. కాగా కేసీఆర్ తెలంగాణ భవన్ కి వస్తారని ముందుగానే తెలియడంతో.. బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఆయనను చూసేందుకు కార్యకర్తలు, అభిమానులు ఎగబడటంతో తోపులాట జరిగింది. అలాగే సీఎం.. సీఎం అని భారీ ఎత్తున నినాదాలు చేయడంతో కేసీఆర్ ఒకింత అసహనానికి గురయ్యారు.



'మీకు దండం పెడతాను, ఒర్లకండిరా బాబు- అని కార్యకర్తలకు విన్నవించినా పరిస్థితి సద్దుమణగలేదు. తోపులాట మధ్యలోనే సెక్యూరిటీ సహాయంతో ఆయన పార్టీ ఆఫీసులోకి అడుగు పెట్టారు. అయితే నేడు జరగనున్న కీలక సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, భారీ బహిరంగ సభ తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకొనున్నారు. అదే విధంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులకు, శ్రేణులకు కేసీఆర్ దిశా నిర్ధేశం చేయనున్నారు.

## ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందిద్దాం

**-ప్రిన్సిపల్ శైలజ.**

**టీ మీడియా, ఫిబ్రవరి 19: కాప్రా** :రక్తహీనతను నివారించి విద్యార్థులకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందిద్దామని. ప్రతి ఒక్కరు గా పౌష్టికాహారం తీసుకోవాలని పాఠశాల కమిటీ సభ్యులు డాక్టర్లలితారామన్. పురుషోత్తం అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లోని శ్రీశ్రీ




జ్ఞాన్ మందిర్ పాఠశాలలో బుధవారం జనహిత సేవాట్రస్టు భారత్వికాస్ పరిషత్ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ సభ్యులు లలితారామన్పురుషోత్తం మాట్లాడుతూ మానవ శరీరంలోహిమోగ్లోబిన్శాతంతగ్గితేఆరోగ్యసమస్యలుఉత్పన్నమవతాయనిఐరన్అధికంగాఉండేపీచుపదార్థాలు.ఆకుకూరలుతీసుకుంటేఇనుము పెరుగుతుందని.రక్తహీనతలేనిసమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. విద్యార్థులు యోగా పై మక్కువ పెంచుకోవాలని యోగాతో మానసిక ఆరోగ్యంతోపాటు శారీరకవృద్ధిచెందవచ్చని తెలిపారు. అనంతరం వైద్యులు 400మందివిద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించి పోలిక్ యాసిడ్మందులు అందజేశారు. ఐరన్ శాతం తక్కువగావున్న విద్యార్థులకు.వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి హిమోగ్లోబిన్ పెంచేపద్ధతులను వివరించారు. జనహిత సేవాట్రసు భారత్ వికాస్ పరిషత్ల సేవలు అభినందనీయ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలపెరిన్సిపల్ శైలజ జనహిత సేవా ట్రస్టు కోఆర్డినేటర్ బి. నర్సింగ్ రావ్ .పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలియజేసినకొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి19,మేడ్చల్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీమెంబర్ గా , తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి



నియమితులైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం భీమిడి జైపాల్ రెడ్డి గారికి హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పదవి రావడానికి భీమిడి జైపాల్ రెడ్డి గారికి సహకరించిన హన్మంతన్నకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నాని), ధర్మకర్తలు భీమిడి సంజీవ రెడ్డి (కొండల్ రెడ్డి), గుడిసెనీ హరికృష్ణ, తూంకుంట జగదీశ్ గౌడ్, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వజ్జల శేశాంత్(బన్నీ), యూత్ నాయకులు భీమిడి బాల్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రదీప్, వెంకటేశ్, భాను చందర్, భరత్ పాల్గొన్నారు.

## శివాజీ కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 19,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి



పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఛత్రపతి మహారాజ్ వీరత్వనికి ప్రతీక అన్నారు.అతని ధైర్యసాహసాలు మన అందరికీ ఆదర్శం అన్నారు.ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు శివాజీ మహారాజ్ అన్నారు.యువతరంలో యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి,శివకుమార్ గౌడ్,గుమస్త మధుసూదన్,అశోక్, రషీద్ బేగ్, పులి రాజు,రాజు యాదవ్,గణేష్,మురళి క్రిష్ణ, లాల్ మహమ్మద్ భాస్కర్,కృష్ణ యాదవ్,నరేష్ గౌడ్,సుజిత్ రెడ్డి,అఖిల్,సంతోష్ యాదవ్,నరేందర్,ఈగ ఆంజనేయులు, కొండయ్య, కాలనీవాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కుమారీ ఆంటీ పూజ గదిలోరేవంత్ ఫోటో

**-ఫుడ్ స్టాల్ తెరిచే ముందు నిత్యపూజలు..!**

**టీ మీడియా, ఫిబ్రవరి 19, హైదరాబాద్ బ్యూరో:**కుమారీ ఆంటీని తెలుగు జనాలకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. తొలుత మాదాపూర్‌లోని ఐటీసీ కోహినూర్ సమీపంలో పెట్టిన ఫుడ్ స్టాల్ ద్వారా ఆమె పాపులర్ అయ్యారు. వెజ్, నాన్ వెజ్ భోజనాలను సరసమైన ధరలకే అందిస్తూ ఉండటంతో.. ఆమె వద్దకు స్థానికులతో పాటు ఫుడ్ లవర్స్ క్యూ కట్టారు. ఇక ఫుడ్



వ్లాగర్స్, యూట్యూబ్ వాళ్లు సందడి కూడా అక్కడ పెరిగిపోవడంతో.. స్థానికంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో స్టాల్ తీసేయాలని పోలీసులు సూచించారు. ఈ అంశం అప్పట్లో నెట్టింట దుమారం రేపింది. ఆమె తన పొట్ట కొట్టారంటూ బాధను వ్యక్తపరచడంతో విషయం సీఎం రేవంత్ దాకా వెళ్లింది.కుమారి స్ట్రీట్ ఫుడ్ స్టాల్‌ను తీయకుండా.. ఆమెను ఇబ్బంది పెట్టకుండా.. ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. దీంతో కుమారీ ఆంటీ సీఎం రేవంత్‌కు రుణపడి ఉంటానని చెప్పారు. ఆ తర్వాతి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో వరదలు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50వేలు విరాళం అందజేశారు. తాజాగా కుమారీ ఆంటీ మరోసారి వార్తల్లోకి వచ్చింది.ఈసారి ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను తాను పూజించే దేవుళ్ల గదిలో పెట్టుకుంది కుమారి ఆంటీ. సీఎం రేవంత్‌కు నిత్యం పూజలు చేయడం హాట్ టాపిక్ అయింది. తన ఫుడ్ స్టాల్ ఈరోజు ఉందంటే, తక్కువ ధరలో మంచిగా కడుపు నిండా అన్నం పెడుతున్నానంటే.. దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కారణమని కుమారి అంటీ చెబుతున్నారు. అందుకు తనకు ఆయన దైవంలాంటి వారని వెల్లడించారు. ప్రతిరోజు తన దేవుళ్లతో పాటు, రేవంత్ ఫోటోకు కూడా దండం పెట్టుకుని బిజినెస్ స్టార్ట్ చేస్తానని కుమారీ ఆంటీ చెప్పడం విశేషం.

## కేజీ టు పీజీ విద్యలో సమూల మార్పులు..

**-రేమండ్స్‌తో కీలక ఒప్పందం**

**టీ మీడియా, ఫిబ్రవరి 19, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో సమూల మార్పులు చేసేందుకు కూటమి సర్కార్ చకచకాల ఏర్పాట్లు చేస్తుంది. మన విద్యా రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ఇప్పటి



వరకు అమలు చేస్తోన్న మూస పద్ధతులకు స్వస్తి చెప్పి సృజనాత్మకత పెంపొందించేలా కేజీ టు పీజీ విద్య కరిక్యులమ్‌లో సమూల మార్పులు తెస్తున్నామని అన్నారు. డిగ్రీ విద్యా పూర్తి చేసుకుని కాలేజీ నుంచి బయటకు వచ్చే విద్యార్థికి వెనువెంటనే ఉద్యోగం లభించేలా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. జాతీయ విద్యావిధానం లక్ష్యసాధనలో భాగంగా రాష్ట్రంలో విద్యానైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.ఉండవల్లిలోని మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఏపీ ప్రభుత్వంతో సింఘానియా గ్రూప్ (రేమండ్స్) అవగాహన ఒప్పందం కుదిరింది. తిరుపతి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, నాణ్యత, ఉపాధ్యాయ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ వంటి అంశాల్లో విద్యా నైపుణ్యాన్ని తీసుకురావడం ద్వారా పాఠశాలల నిర్వహణలో మార్పులు తేవాలని నిర్ణయించారు. జాతీయ విద్యావిధానంతో సమాంతరంగా సాంకేతికత అనుసంధానం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఐదేళ్ల వ్యవధిలో ఈ కార్యక్రమం అమలు చేయనున్నారు. తద్వారా లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందనుంది. తిరుపతి తర్వాత అమరావతి, విశాఖపట్నం, కాకినాడకు కూడా ట్రస్ట్ సేవలను విస్తరించనున్నారు.విద్యార్థులను ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యవంతంగా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సింఘానియా గ్రూప్ చైర్మన్ తెలిపారు. అలాగే పాఠశాలల్లోని ఉపాధ్యాయుల సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు విజయవాడ, వైజాగ్, అమరావతిలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. పాఠ్యాంశాల్లో సాంకేతికతను మెరుగుపరచడం, ఆంగ్లంలో విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలను బలోపేతం చేయడం ద్వారా విద్య నాణ్యతను పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు

## చదువును కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవాలి

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, ఫిబ్రవరి 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణ కేంద్రంలో దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో కాకతీయ స్కూల్ యజమాన్యం అన్యువల్ డే ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొనడం జరిగింది.చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో గల ప్రముఖ స్కూల్స్ లలో కాకతీయ స్కూల్ కూడా ఒకటి అని స్కూల్లో విద్య తో పాటు ఆటలకు కూడా తగు ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు ,వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. చదువును కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవడం వల్లనే ఉన్నత



స్థాయికి ఎదుగుతారని అన్నారు.స్కూల్ యజమాన్యం చిన్నారెడ్డిని శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. చిన్నారెడ్డి స్కూల్ యజమాన్యన్ని కర్ణాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ,ఫిరోజ్ లను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల జనార్ధన్, గట్టు రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జ రి గిం ది .

## బర్డ్ ఫ్లూ కలకలం... నాలుగు వేల కోళ్లు మృతి

**టీ మీడియా ,ఫిబ్రవరి 19 ,మదనాపురం :**తెలంగాణలో బర్డ్ ఫ్లూ వ్యాధి విస్తృతంగా వ్యాపిస్తుంది. ఒకేసారి నాలుగు వేల కోళ్లు మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతుంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్ లో 4,000 కోళ్లు మృతి చెందాయి.బర్డ్ఫ్లూ వ్యాధితో ఒకేసారి నాలుగువేల కోళ్లు మృతి చెందడం వనపర్తి జిల్లాలో మొదటిసారి. ఒకేసారి ఇన్ని కోళ్లు మృతి చెందడానికి కారణాలు తెలపాలని వెటర్నరీ అధికారులకు సమాచారం ఇచ్చిన నిర్లక్ష్యం చేశారని అందుకే నాలుగు వేల కోళ్లు చనిపోయాయని రైతు ఆగ్రహం వ్యక్తం చేశారు. బర్డ్ ఫ్లూ వ్యాధి వల్లనే చనిపోయాయని దీనిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతిసారి కోళ్లపై ఎంతో కొంత లాభం



వచ్చేదని, ఈసారి మాత్రం పూర్తిగా నష్టపోయానని తనకు తగిన న్యాయం చేయాలని రైతు కోరారు. ఈ కోళ్లను ప్రీమియం కంపెనీ వారి నుండి తెచ్చి సాకుతున్నానని నాలుగు వేల కోళ్లు మృత్యువాత పడడానికి కంపెనీ వారికి సమాచారం ఇచ్చాను. ప్రీమియం కంపెనీ తాను అందించిన సమాచారాన్ని తేలిగ్గా తీసుకుందని వ్యాధి నివారణకు ప్రీమియం కంపెనీ ఏమి చేయాలో తనకు ఏమి చెప్పలేదని వాపోయాడు.

## హన్మంత్ రెడ్డి,కోలన్ రాజశేఖర్ రెడ్డి కీ ఆహ్వానం

**టీ మీడియా, ఫిబ్రవరి 19,మేడ్చల్:**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఆర్, జి, కె శ్రీ ఉమామహేశ్వరస్వామి మరియు నల్ల పోచమ్మ దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డిను ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పితాని శ్రీనివాస్ రావు, వి . వి రమణ, ఎమ్ శివనాగరాజు మరియు ధనలక్ష్మి పాల్గొన్నారు.



## అసభ్యకరంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 19,మేడ్చల్:**హైదరాబాదులోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లొ తెలంగాణ శెట్టిబలిజ సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు గుత్తుల మీరా కుమార్ గారి ఆధ్వర్యంలో కోళ్ల బత్తుల శివ అనే వ్యక్తి పైన కంప్లైంట్ చేశారు, శెట్టిబలిజ కమ్యూనిటీకి సంబంధించిన మహిళలపైన అసభ్యకరంగా మాట్లాడుతూ శెట్టిబలిజ జాతిని కించపరిచే విధంగా వీడియోలు పోస్ట్ చేశారని , ఇతనిపైన క్రిమినల్ చర్య తీసుకోవాలని జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు, శ్రీ గుత్తులు మీరా కుమార్ గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర రావు గారు, శెట్టిబలిజ, ట్రెజరర్ పిల్లి నాగోపాలకృష్ణ,



పెద్దలు, శ్రీ కడలి మృత్యుంజయుడు , వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రీ విత్తనాలు భాస్కర్ రావు గారు, వర్కింగ్ ప్రెసిడెంట్, చింతపల్లి వెంకటేశ్వరరావు , ఆర్గనైజ్ సెక్రెటరీ, శ్రీ గుబ్బల లక్ష్మీనారాయణ, శ్రీలం శ్రీనివాసరావు , మరియు చింతల సంఘం సభ్యులు, రంగారెడ్డి నగర్ శెట్టిబలి సంఘ సభ్యులు, హైదరాబాద్, కొప్పిగుంట శెట్టి బలిజ సంఘం సభ్యులు పాల్గోవడం జరిగినది.

## ప్రేమ్ టైలర్స్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

**టీ మీడియా, ఫిబ్రవరి 19, వనపర్తి బ్యూరో :** ప్రేమ్ టైలర్స్ నానమోని మన్నెం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ప్రేమ్ టైలర్ షాపు నందు బట్టలు కుట్టించిన కస్టమర్కు శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా హెల్మెట్ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై వెళ్ళినప్పుడు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఆయన కోరారు. ప్రేమ్ టైలర్ చేసిన సేవలను ఆయన ఎంత చెప్పిన




తక్కువనే ఆయన కొనియాడారు. గంధం నాగరాజు మాట్లాడుతూ మన్నెం చేసే సేవలు ప్రజల్లో అవగాహన తేవాలని తన వంతు సేవా భావంతో ముందుకు వెళుతున్నాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్యాల శాంతయ్య, ఎండి బాలమియా , సి. కుర్మయ్య , ఏసుప్రభు శివకుమార్, విష్ణు యాదవ్ పాల్గొన్నారు.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా..

గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అధికారి.రేఖ కుటుంబం 1976లో ఢిల్లీకి మారింది. అప్పటికి అతనికి రెండేళ్ల వయసు. దీని తరువాత, రేఖ ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య ఢిల్లీలో జరిగింది.బాల్యంలోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) విద్యార్థి విభాగం అయిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో చేరారు.ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడు, ఆమె దౌలత్ రామ్ కళాశాలలో కార్యదర్శి ఎన్నికల్లో విజయం సాధించారు.1995%-%96లో, ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీ చేసి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. రేఖ తన చదువును %బాదీ% వరకు పూర్తి చేసింది.తన చదువు పూర్తయిన తర్వాత, రేఖ గుప్తా 2003-04లో బీజేపీ యువ మోర్చా ఢిల్లీ యూనిట్‌లో చేరి కార్యదర్శి పదవిని చేపట్టారు.2004 నుండి 2006 వరకు ఆమె భారతీయ జనతా యువ మోర్చా జాతీయ కార్యదర్శిగా పనిచేశారు.2007: ఉత్తర పితంపుర నుండి కౌన్సిలర్ ఎన్నికయ్యారు.2007-09: ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌లో మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి కమిటీకి రెండు సంవత్సరాలు చైర్‌పర్సన్‌గా ఉన్నారు.2009: ఢిల్లీ బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.2010: బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా బాధ్యతను నిర్వహించారు.రేఖా గుప్తా 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె షాలిమార్ బాగ్ స్థానం నుండి పోటీ చేశారు. 2015లో ఆమె ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన వందన కుమారి చేతిలో దాదాపు 11 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2020లో దాదాపు 3,400 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే, 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె వందన కుమారిని భారీ తేడాతో ఓడించారు.కొత్త ముఖ్యమంత్రి, మంత్రివర్గ మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఫిబ్రవరి 20న ఢిల్లీలో జరుగుతుంది. ఢిల్లీలో డిప్యూటీ సిఎం ఫార్ములా కనిపించదు. ఢిల్లీలో ముఖ్యమంత్రితో పాటు 6 మంది మంత్రులు ప్రమాణం చేస్తారు. ఈ వేడుక మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమం రాంలీలా మైదానంలో నిర్వహిస్తారు. ఇందు కోసం ముమ్మర సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఘనంగా చేయడానికి బీజేపీ సన్నాహాలు చేస్తోంది. ఢిల్లీ కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిథుల జాబితా వచ్చేసింది. ఈ కార్యక్రమానికి బీజేపీ వివిధ రాష్ట్రాల్లోని తన ప్రభుత్వాలకు చెందిన మొత్తం 20 మంది ముఖ్యమంత్రులను ఆహ్వానించింది. వీరిలో ఉత్తరప్రదేశ్ నుండి నాగాలాండ్ వరకు ఉప ముఖ్యమంత్రులు కూడా ఉన్నారు.ఉత్తరప్రదేశ్ నుంచి కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రిజేష్ పాఠక్, మహారాష్ట్ర నుంచి ఏక్‌నాథ్ షిండే , అజిత్ పవార్, మధ్యప్రదేశ్ నుంచి రాజేంద్ర శుక్లా, జగదీష్ దేవరా, రాజస్థాన్ నుంచి దివ్య కుమారి, ప్రేమ్‌చంద్ బైర్వ, ఒడిశా నుంచి ప్రతిభా పరిదా, కనక్‌వర్ధన్ సింగ్, ఛత్తీస్‌గఢ్ నుంచి అరుణ్ సా, విజయ్ శర్మ, అరుణాచల్ ప్రదేశ్ నుంచి చౌనా మెయిన్, ఆంధ్రప్రదేశ్ నుంచి పవన్ కళ్యాణ్, బీహార్ నుంచి విజయ్ కుమార్ సిన్హా, సామ్రాట్ చౌదరి, ప్రెస్టోన్ టిన్సోంగ్, నార్టియాంగ్ నుంచి ఎమ్మెల్యే సంగియావ్‌భాలాంగ్ ధార్, నాగాలాండ్ నుంచి టిఆర్ జెలియాంగ్, యంతుంగో పాటన్ రాంలీలా మైదాన్‌లో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో మూడు రకాల దశలు ఉంటాయి. ప్రధాన వేదికపై ప్రధాని మోదీ, లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో పాటు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొంటారు. మరోవైపు ప్రత్యేక అతిథులు హాజరవుతారు. సంగీత కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు మూడవ వేదికపై ఉంటారు. ఈ కార్యక్రమంలో కైలాష్ ఖేర్ ప్రదర్శన ఇస్తారని చర్చ జరుగుతోంది.